క్లుప్తంగా

ఆలస్యంగా పన్ను చెల్లిస్తే జరిమానా

● సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్

మిర్యాలగూడ : మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు ఆస్తి పన్ను ఆలస్యంగా చెల్లిస్తే జరిమానా తప్పదని సబ్కలెక్టర్ నారాయణ్అమిత్ అన్నారు. ఆదివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ పట్టణాభివృద్ధితోపాటు ప్రజలకు కావా ల్సిన మౌలిక సదుపాయాల కోసం ప్ర జల నుంచి వసూలు చేసిన పన్నుల ద్వా రానే అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. ఆలస్యంగా పన్నులు చెల్లిస్తే ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆస్తి జప్తుతోపాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు పన్నులను మున్సిపల్ కార్యాలయంలో కాని మీసేవాలో కాని, మున్సి పల్ కార్యాలయంలో కాని చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలన్నారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ యూసుఫ్ ఉన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

పెద్దఅడిశర్లపల్లి : పుట్టంగండి సబ్ స్టేషన్ మరమ్మతుల నేపథ్యంలో సోమవారం పెద్దఅడిశర్లపల్లి మండల పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఆదివారం ఏఈ కావ్య ఒక ప్రకటనలో తెలిపారు. వద్దిపట్ల, పడమటితండా, చింతల్తండా, పుట్టంగండి, పావురాలగట్టు, నక్కలపెంటతండా గ్రామాలకు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని ఆమె కోరారు.

అడవిదేవులపల్లిలో ఉచిత వైద్యశిబిరం

అడవిదేవులపల్లి : మిర్యాలగూడ పట్టణానికి చెందిన జ్యోతి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం అడవిదేవులపల్లి మండల కేంద్రంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ముప్పా రామారావు మాట్లాడుతూ గ్రామస్తులకు ఉచితంగా గుండె, గ్యాస్ట్రో, యూరాలజీ, ఆర్థో పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నామని, ఆరోగ్య శ్రీ, తెల్లరేషన్కార్డు ఉన్నవారికి తమ ఆస్పత్రిలో ఉచితంగా ఆపరేషన్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సేవలను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈకార్యక్రమంలో వైద్యులు ముప్పా శ్రీహర్ష, ఆదిల్బాషా, ఎం.వెంకటేష్, జగదీష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎంపీ పరామర్శ

నిడమనూరు : కాంగ్రెస్ కార్యకర్త కుటుంబాన్ని పార్లమెంట్ సభ్యుడు కుందూరు రఘువీర్రెడ్డి ఆదివారం పరామర్శించారు. జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా నిడమనూరు మండల పార్టీలో క్రియాశీలకంగా పని చేసి కుందూరు లక్ష్మారెడ్డి ఇటీవల ఆరోగ్య సమస్యలతో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను ఎంపీ పరామర్శించారు. ఆరోగ్య సమస్యలకు సంబంధించిన వివరాలు ఆస్పత్రి ఖర్చు వివరాలను అడిగి తగిన ఆర్థిక సాయం అందిస్తానని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. ఎంపీ వెంట స్థానిక నాయకులు మేరెడ్డి వెంకట రాహుల్రెడ్డి, ఉన్నం చిన్న వీరయ్య, మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, మేరెడ్డి వెంకటరమణారెడ్డి, యడవెల్లి వంశీరెడ్డి, పగిల్ల శివ తదితరులు ఉన్నారు.

గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యం

త్రిపురారం : : గ్రామాలు, తండాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని త్రిపురారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముడిమళ్ల బుచ్చిరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కుంకుడుచెట్టు తండా గ్రామ పంచాయతీ పరిధిలోని పానుగోతు తండాలో రూ. 5లక్షల ఎస్డీఎఫ్ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. తండాల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకొని పనులు సకాలంలో పూర్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దనావత్ భాస్కర్ నాయక్, బిట్టు రవి కుమార్, జిల్లా సంయుక్త కార్యదర్శి జానయ్య, అనిల్, పాండునాయక్ పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

గుర్రంపోడు : మండలంలోని వద్దిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన మేకల నాగిరెడ్డి అనే వ్యక్తి ఆదివారం గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు నల్లగొండ ఆస్పత్రికి తరలించారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల మనస్తాపానికి గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు గ్రామస్తులు తెలిపారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ అక్కడ కొలుకుంటున్నట్లు తెలిపారు.

నెమలి మాంసం విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు

వేములపల్లి: వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామానికి చెందిన నిమ్మల రమేష్ గ్రామంలో నెమలి, దుప్పి మాంసం విక్రయిస్తున్నట్లు సమాచారం అందడంతో ఆదివారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ డి. వెంకటేశ్వర్లు ఆదివారం తెలిపారు. అతడి నుంచి రెండు నెమళ్లు, ఒక దుప్పి మాంసాన్ని స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

గ్రామాల్లో పడకేసిన పారిశుద్ధ్యం

● చెత్తాచెదారంతో వీధులు
● పూడుకుపోయిన డ్రెయినేజీలు
● పట్టించుకోని ప్రత్యేకాధికారులు


అడవిదేవులపల్లి : అధ్వానంగా ఉన్న డ్రెయినేజీ


అడవిదేవులపల్లి : బంగారుకుంట గ్రామంలో చెత్తాచెదారంతో నిండిన డ్రెయినేజీ

అడవిదేవులపల్లి : ప్రత్యేకాధికారుల పాలనలో గ్రామాల్లో పారిశుద్ధ్యం అధ్వాన్నంగా మారింది. అధికారుల నిర్లక్ష్యం ప్రజల పాలిట శాపంగా మారుతుంది. అడవిదేవులపల్లి మండలంలోని ప్రతీ గ్రామంలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. మండలంలోని ఏ గ్రామంలో చూసినా పూడిక తీయని మురుగుకాల్వలు, వీధుల్లో ప్రవహిస్తున్న మురుగునీరు, చెత్తాచెదారంతో వీధులు దర్శనమిస్తున్నాయి. మండల కేంద్రమైన అడవిదేవులపల్లితోపాటు కొత్తనందికొండ, మొల్కచర్ల, చాంప్లాతండా తదితర గ్రామాల్లో ఈ పరిస్థితి తీవ్రంగా ఉంది. పారిశుద్ధ్య లోపం కారణంగా దోమలు ప్రబలి ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో సర్పంచ్లు ఉంటే సమస్య చెప్పేవారమని, అధికారులు అందుబాటులో ఉండకపోవడంతో, పారిశుద్ధ్య సిబ్బంది నిర్లక్ష్యం చూపుతున్నారని పలువురు చెబుతున్నారు. పారిశుద్ధ్య మెరుగదలకు తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

సర్పంచ్ పదవీకాలం పూర్తవడంతో..

మండలంలో మొత్తం 13 గ్రామపంచాయతీలు, వాటి పరిధిలో మరో 16ఆవాసాలు ఉన్నాయి. మొత్తం మండలంలో 17,249 మంది జనాభా ఉన్నారు. గత సర్పంచ్ల పదవీకాలం పూర్తయి ఏడాది దాటింది. గతేడాది జనవరి చివరి నుంచి గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారులను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దీంతో అప్పటి నుంచి ప్రత్యేకాధికారులదే పర్యవేక్షణ బాధ్యత. అయితే గ్రామపంచాయతీల ప్రత్యేక అధికారులు పారిశుద్ధ్యంపై దృష్టి పెట్టకపోవడంతో పరిస్థితి తీవ్రంగా ఉంది. ఉన్నతాధికారులు పర్యవేక్షణ జరిపి ప్రత్యేక అధికారులపై చర్యలు తీసుకుంటే తప్పా పారిశుద్ధ్యం మెరుగుపడని పరిస్థితులు గ్రామాల్లో నెలకొన్నాయి.

పారిశుద్ధ్యం మెరుగుపర్చాలి



మండలంలోని అన్ని గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్య ఉంది. ప్రత్యేక అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రత్యేక నిధులు కేటాయించి డ్రెయినేజీ నిర్మాణాలు చేపట్టాలి ఉన్నతాధికారులు పర్యవేక్షణ జరిపి ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాలి.

– పెద్దింటి ఏడుకొండలు, అడవిదేవులపల్లి

మురుగు నీళ్లు పారుతున్నాయి



గ్రామాల్లో మురుగు కాలువలు పూడిక తీయడం లేదు. దీంతో మురుగు నీరు వీధుల్లోకి వచ్చి దుర్వాసన వస్తుంది. చెత్త ఎత్తే వారే కరువయ్యారు. పారిశుద్ధ్య లోపం కారణంగా గతంలో మా తండాలో విష జ్వరాలు ప్రభలాయి. పారిశుద్ధ్య మెరుగుదలకు చర్యలు తీసుకోవాలి.

– కుర్ర బాలచందర్, బంగారుకుంట

సకాలంలో పన్నులు చెల్లించండి

● మున్సిపల్ కమిషనర్ సుదర్శన్


ఆస్తి పన్ను వసూలు చేస్తున్న కమిషనర్

దేవరకొండ : దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలో సకాలంలో ఆస్తి, నీటి పన్నులను చెల్లించాలని దేవరకొండ మున్సిపల్ కమిషనర్ సుదర్శన్ అన్నారు. ఆదివారం పట్టణంలోని వ్యాపార సముదాయాలు, ఇంటి పన్నులకు సంబంధించి స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటి పన్నుల వసూళ్లను ఆయన పరిశీలించి మాట్లాడారు. 2024–25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పన్నులను చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. ఇప్పటికే మొండి బకాయిదారులకు రెడ్ నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. పన్నులు చెల్లించని ఎడల ఆస్తులు జప్తు చేయనున్నట్లు తెలిపారు. ఆయన వెంట ఆరీఫుద్దీన్, రాకేష్, నక్కనాయక్, వార్డు ఆఫీసర్లు, తదితరులున్నారు.

భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేయాలి


నిర్మాణ పనులను పరిశీలిస్తున్న శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్రెడ్డి

మిర్యాలగూడ : రెడ్డి సంక్షేమ సంఘం భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేయాలని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలో నిర్మాణంలో ఆ సంఘం భవనాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి రైతులకు, మహిళలకు ఆధునీక వ్యవసాయంపైన శిక్షణ తరగతులు నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా యువతీ, యువకులకు స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాంల నిర్వహించి వారి స్వయం ఉపాధికి బాటలు వేయాలన్నారు. భవన నిర్మాణానికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు కంచర్ల అనంతరెడ్డి, అధ్యక్షుడు అనుముల మధుసూదన్రెడ్డి, మాజీ కౌన్సిలర్ శాగా జలంధర్రెడ్డి, బుచ్చిరెడ్డి, నరసింహారెడ్డి, శ్రీరాంరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, వెంకట్రెడ్డి, నరేందర్ రెడ్డి, ఎర్రమాల వెంకట్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం


తిరుమలగిరి(నాగార్జునసాగర్) : ఆర్థిక సాయం అందజేస్తున్న స్నేహితులు


డిండి : ఆర్థికసాయాన్ని అందజేస్తున్న చేయూత సభ్యులు

తిరుమలగిరి (నాగార్జునసాగర్) : మండలంలోని నాయకునితండాకు చెందిన సఫావత్ కిచ్యా నాయక్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న కిచ్యా నాయక్ పదో తరగతి స్నేహితులు ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని సంకల్పించుకొని పదో తరగతి బ్యాచ్కు చెందిన స్నేహితుల సహకారంతో సమకూర్చిన రూ.40500లను ఆ కుటుంబ సభ్యులకు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా వీరిని గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మేరావత్ ముని నాయక్, నాగేందర్ నాయక్, సోమ్లా, జైలాల్, రమేష్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

డిండి : మండల పరిధిలోని బొగ్గులదొన గ్రామానికి చెందిన వరికుప్పల బాలాజీ ఆదివారం మృతి చెందాడు. బొగ్గులదొన యువత చేయూత ఆధ్వర్యంలో మృతుడి కుటుంబ సభ్యులకు రూ.10వేలు ఆర్థికసాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, చంద్రయ్య,శ్రీను, సైదులు, సురేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.


పెద్దవూర: ఆర్థిక సాయం అందిస్తున్న తండావాసులు

ఆర్థిక సాయం అందజేత

పెద్దవూర: మండలంలోని నాయినివానికుంటతండాకు చెందిన రమావత్ కృష్ణ తన వ్యవసాయ పొలంలోని చేపల చెరువులో విద్యుత్ మోటార్ను ఆన్ చేయబోయి విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. ఆదివారం తండావాసులు, స్నేహితులు కలిసి తమవంతు సాయంగా కృష్ణ భార్య జ్యోతికి రూ.10వేల ఆర్థిక సాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో తండావాసులు, స్నేహితులు పాల్గొన్నారు.

రంజాన్ కిట్ల పంపిణీ

మిర్యాలగూడ అర్బన్ : రంజాన్ పర్వదినం పురస్కరించుకొని జనమైత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎండీ మునీర్ అహ్మద్ షరీఫ్ రంజాన్ కిట్లను ముస్లింలకు అందజేశారు. ఆదివారం ఫౌండేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 120 నిరుపేద కుటుంబాలకు రంజాన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు పల్లె కిశోర్కుమార్, జరీనా, అమీర్ అలీ, రషీద్, యాదగిరి, సందీప్, అహ్మద్అలీ, సీతారాం, ముస్లిం మత పెద్ద పుష్పి ఇమ్రాన్ పాల్గొన్నారు.


రంజాన్ కిట్లను అందజేస్తున్న జనమైత్రి ఫౌండేషన్ సభ్యులు

మద్యం, డ్రగ్స్ వద్దు.. ఆరోగ్యమే ముద్దు


అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయుడు

కొండమల్లేపల్లి : మద్యం, డ్రగ్స్ వద్దు... ఆరోగ్యమే ముద్దంటూ కొండమల్లేపల్లి పశువుల సంతలో ఆదివారం సామాజిక కార్యకర్త, గోరంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్ అవగాహన కల్పించారు. సంతలో కరపత్రం పంచుతూ, బ్యానర్ ప్రదర్శించి అవగాహన కల్పించారు. డ్రగ్స్, మద్యం వల్ల కలిగే అనార్థాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

21ఏళ్ల తర్వాత ఒకే వేదికపై పూర్వ విద్యార్థులు


మిర్యాలగూడ : ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు


గుర్రంపోడు : చేపూరు జెడ్పీహెచ్ఎస్లో..

మిర్యాలగూడ : మండలంలోని యాద్గార్పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003–04 విద్యా సంవత్సరంలో పదో తరగతి విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు 21 సంవత్సరాల తరువాత ఆదివారం పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకొని ఆహ్లాదంగా గడిపారు. ఈ సందర్భంగా వారు పాఠశాలలో తమ గత స్మృతులను గుర్తు చేసుకోని ఆడిపాడారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన ప్రధానోపాధ్యాయుడు లింగారెడ్డి, ఉపాధ్యాయులు నాగార్జునరెడ్డి, భవాని, బాలునాయక్లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాంకుమార్, గీత, రామకృష్ణ, శ్రీనివాస్, జ్యోతి, రేహానా, శివకుమార్, వెంకన్న, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

గుర్రంపోడు : మండలంలోని చేపూరు గ్రామంలో ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2002–2003 బ్యాచ్ పదోతరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పాఠశాల స్నేహం బలమైనదని, పూర్వ విద్యార్థులందరూ భవిష్యత్తులో ఒకరికినొకరు అండగా ఉండాలని వక్తలు అన్నారు. ఆనాటి గురువులైన క్షేత్రయ్య, వెంకటేశ్వర్లు, గిరిజాపతి, అన్వర్పాషా, శ్రీపతిరావులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రవి, నర్సింహ్మా, రాము, నవీన్, వెంకటేష్, కోటేష్, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

భగత్సింగ్, రాజ్గురు, సుఖ్దేవ్లకు నివాళి


వేములపల్లి : వేములపల్లిలో రక్తదానం చేస్తున్న డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు


మాడుగులపల్లి : కాగడాల ర్యాలీ నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ నాయకులు


కొండమల్లేపల్లి : భగత్సింగ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు


చింతపల్లి : మాల్ వెంకటేశ్వర్నగర్లో..

మిర్యాలగూడ : స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ వర్ధంతిని ఎంసీపీయూ ఆధ్వర్యంలో పట్టణం కేంద్రంలో ఆదివారం నిర్వహించారు. ఈస ందర్భంగా ఆయన చిత్రపటానికి ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వస్కుల మట్టయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వస్కుల భరత్, రామాంజి జ్యోతి, కాశీ, కిరణ్, కిరణ్, మల్లేష్, రమణ, సందీప్, గురవయ్య, వీరన్న, హరీష్, మురళీ, మహేందర్, లక్ష్మణ్, పుల్లయ్య, యాదగిరి పాల్గొన్నారు.

మిర్యాలగూడ అర్బన్ : మిర్యాలగూడ పట్టణకేంద్రంలో ఎస్ఎఫ్, డీవైఎఫ్ఐ, సీపీఐ, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో భగత్సింగ్, సుఖ్దేవ్, రాజ్గురుల వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రవినాయక్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ నాయకులు జగన్, సైదానాయక్, వదూద్, పలా భిక్షం, పాదూరి గోవర్ధన, వీరన్న, నాగరాజు, శ్రీను, రవి, మోహన్, రంగా ఏఐవైఎఫ్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగానాయక్, సీపీఐ నాయకులు ఎండీ.సయ్యద్, జిల్లా యాదగిరి, వెంకన్న, ఉదయ్కుమార్, నరసమ్మ, నాగమ్మ, పాల్గొన్నారు.

వేములపల్లి : స్వాతంత్ర్య సమరయోధుడు షాహీద్ భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రక్త శిబిరం ఏర్పాటు చేశారు. అనంతరం భగత్సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రవి నాయక్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్, మాజీ వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని, మాజీ ఎంపీటీసీ చల్లబొట్ల చైతన్య, డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు పఠాని శ్రీను, నాయకులు ప్రణీత్రెడ్డి, సైదానాయక్, సంపత్, సైదులు పాల్గొన్నారు.

హాలియా : మండలంలోని నాయుడుపాలెం గ్రామంలో పీఆర్టీయూ ఆధ్వర్యంలో భగత్సింగ్, రాజ్గురు, సుఖ్దేవ్ వర్ధంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి ఆ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మందా సైదులురావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఏఎస్ఐ యడవెల్లి సోమశంకర్, జాతీయ కబడ్డీ క్రీడాకారుడు రాంబాబు, ఫిజికల్ డైరెక్టర్ యల్లయ్య పాల్గొన్నారు.

భగత్సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలి

నేటి యువత భగత్సింగ్ స్ఫూర్తితో ప్రజా సమస్యలపై ఉద్యమించాలని సీపీఎం మండల కార్యదర్శి అవుతా సైదులు అన్నారు. ఆదివారం హాలియా పట్టణంలో భగత్సింగ్, రాజ్గురు, సుఖదేవ్ల 94వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు రేబెల్లి వెంకటేశ్వర్లు, నాయకులు లింగయ్య, ముసలయ్య, యాకోబు, గోపి, ముత్తయ్య ఉన్నారు.

పెద్దవూర : స్వాతంత్ర సమరయోధుడు భగత్సింగ్ 94వ వర్ధంతిని ఆదివారం మండల కేంద్రంలో సీపీఎం, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి దుబ్బ రామచంద్రయ్య, సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్కే బషీర్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు నాగార్జున, పరమేష్, నాగార్జున, మల్లయ్య, రామకృష్ణ, శోభన్బాబు, శాంతినికేతన్ గురుకుల పాఠశాల హెచ్ఎం ఆంజనేయులు, సంతోష్, శ్రీరాం, అఖిల్, హన్మంతు, పాప, అశోక్, సిద్ధు, యువరాజ్ పాల్గొన్నారు.

దేవరకొండ : స్వాతంత్ర్య సమరయోధులు భగత్ సింగ్, రాజ్గురు, సుఖ్దేవ్ల వర్ధంతిని దేవరకొండ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సీపీఐ కార్యాలయంలో వారి చిత్రపటాలకు పూలమా లేసి నివాళులర్పించారు. లాగే బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్సింగ్ వర్ధంతిని వేర్వేరుగా నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు నూనె రామస్వామి వెంకటయ్య, జ్యోతిబసు, వెంగళయ్య, కృష్ణారెడ్డి, అంతయ్య, పర్మ, నాసిమ్, కిరణ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్గౌడ్, నాయకులు దత్తు, గాంధీ, శ్రీకాంత్, ప్రదీప్, పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి : భగత్సింగ్ 94 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సీపీఎం మండల ప్రధాన కార్యదర్శి కావలి కృష్ణయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సీపీఎం నాయకులు దేవయ్య, సత్యనారాయణ చారి, పాల్గొన్నారు.

డిండి : మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ఆదివారం ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు షాహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్దేవ్ల వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు నవీన్, అధ్యక్షుడు వినయ్, మహేష్, నరేస్, శ్రీకాంత్, సుశాంత్, జాను, ఫీటర్ పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కొండమల్లేపల్లి మండల కేంద్రంలో భగత్సింగ్ 94వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రమావత్ లక్ష్మణ్, పూజ, నందిని, హారిక, రూప, శ్రీజ పాల్గొన్నారు.

చింతపల్లి : మండలంలోని మాల్ వెంకటేశ్వర్నగర్లో ఆదివారం భగత్ సింగ్ వర్ధంతిని సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉడుకుంట్ల రాములు, గణేశ్, కృష్ణయ్య ఉన్నారు.

మాడుగులపల్లి : స్వాతంత్ర్య సమర యోధుడు భగత్సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ నాయకులు కాగడాల ర్యాలీ నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు శ్రీనివాస్, డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకర్, శ్రీను, గోవర్ధని, సంపత్, రవి, ఎల్ల య్య, చింటు, పాల్గొన్నారు.


దేవరకొండ : ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో..


హాలియా : నాయుడుపాలెంలో..


పెద్దవూర : సీపీఎం ఆధ్వర్యంలో..

సాగర్లో దాసి సుదర్శన్ చిత్రకళా నిలయం ఏర్పాటు


నాగార్జునసాగర్ : స్థానిక హిల్కాలనీలో జాతీయ అవార్డు గ్రహీత, ప్రముఖ చిత్రకారుడు సీనియర్ జర్నలిస్టు, దాసి సుదర్శన్పేరుతో కళానిలయం ఏర్పాటు చేయనున్నట్లు సాహితీవేత్తలు, సహచరమిత్రులు తెలిపారు. ఏప్రిల్ 1 సుదర్శన్ వర్ధంతిని సందర్భంగా ఏర్పట్లుగా చేయడానికి ముందస్తుగా ఆదివారం సాగర్లో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిత్రకళ, ఫొటోగ్రఫీ తదితర రంగాల్లో సేవలందించాడని తెలిపారు. సుదర్శన్ సంస్మరణ సభ ఏర్పాటుకు కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో నిర్వాహకులు ప్రముఖ కార్టునిస్ట్ నర్సింగ్ మట్టి మనుషుల వేదిక కన్వీనర్, పాండురంగారావు, సమూహాసెక్యులర్ రైటర్స్ ఫోరం జిల్లా కన్వీనర్ కస్తూరిప్రభాకర్, కళాకారులు విజయ్, వెంకట్రమణ, కిరణ్, స్థానిక జర్నలిస్ట్ ప్రసాద్, అజయ్, వంశీ పాల్గొన్నారు.

బుసిరెడ్డి శాంతన్ కుమార్రెడ్డికి అభినందన


శాంతన్ కుమార్రెడ్డిని అభినందిస్తున్న సీఐ ఆర్కపల్లి ఆంజనేయులు

హాలియా : ఇటీవల విడుదలైన గ్రూపు–1 మెయిన్స్ ఫలితాల్లో 506.5 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ చాటిన అనుముల మండలంలోని రామడుగు గ్రామానికి చెందిన బుసిరెడ్డి శాంతన్ కుమార్రెడ్డిని ఆదివారం పేరూర్ గ్రామానికి చెందిన వికారాబాద్ సీఐ ఆర్కపల్లి ఆంజనేయులు అభినందించారు. శాలువాతో ఘనంగా సత్కరించారు. గ్రూపు–1 ఫలితాల్లో మంచి మార్కులు సాధించిన శాంతన్ కుమార్రెడ్డి తండ్రి బుసిరెడ్డి రవీంద్రరెడ్డి ప్రస్తుతం ఏసీపీ సైబర్ క్రైమ్ బ్రాంచ్ సైబరాబాద్లో విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గ్రూపు–1లో ఉత్తమ ప్రతిభ చాటిన శాంతన్కుమార్రెడ్డిని గ్రామస్తులు, బంధువులు అభినందించారు.

నేవీ ఉద్యోగం సాధించిన యువకుడికి సన్మానం


అభిషేక్ను సన్మానిస్తున్న డిఫెన్స్ అకాడమి డైరెక్టర్ రామయ్య, కుటుంబ సభ్యులు

మిర్యాలగూడ : పట్టణంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం ప్రధాన అర్చకులు కమల్ కుమార్ కుమారుడు అభిషేక్ తన 19ఏళ్ల వయస్సులో ఇండియన్ నేవీలో కొలువు సాధించాడు. ఆదివారం అభిషేక్ను రామయ్య డిఫెన్స్ అకాడమి డైరెక్టర్ రామయ్య, శ్రీనివాస్, శంకర్, ఆలయ చైర్మన్ శ్రీనివాస్, రంగయ్య తల్లిదండ్రులు బంధువులు శాలువా కప్పి సన్మానించారు. అభిషేక్ రామయ్య డిఫెన్స్ అకాడమిలో ఇంటర్ పూర్తి చేసిన అనంతరం జూలై మొదటి వారంలో ఆలిండియా నేవీ ఎస్ఎస్ఆర్ ప్రవేశ పరీక్ష రాగా వెలువడిన ఫలితాల్లో ఇండియన్ నేవీలో కొలువు సాధించి సీనియర్ సెండరీకి రిక్రూట్ అయ్యాడు. ఇండియన్ నేవీకి ఎంపిక కావడానికి అభిషేక్ చాలా కష్టపడ్డాడని, సహకరించిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు.